



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం, 16 ఆగష్టు 2025 : పేజీలు 17



## ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని

# సగర్వంగా నిలబెట్టేలా పాలన

- వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం
- ఎందరో స్వతంత్ర సమర యోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించింది
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం
- స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రసంగించిన శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ప్రసంగిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15)ః ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ... చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గిరిజన సమూహాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మిగతా 3లో

## రెపరెప లాడిన మువ్వన్నెల జెండా

● మేడ్చల్ జిల్లాలో ఘనంగా 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● కలెక్టరేట్ వద్ద జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించిన డా: కేశవరావు ,ఈటల, కలెక్టర్, డీసీపీ, అదనపు కలెక్టర్లు



జెండా వందనం చేస్తున్న ముఖ్య అతిథి డా.కేశవరావు ప్రజా ప్రతినిధులు,అధికారులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డా. కె. కేశవరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**సమరయోధుల త్యాగాలకు జోహార్లు - సంక్షేమంపై దృష్టి**

ఈ సందర్భంగా డా. కేశవరావు మాట్లాడుతూ,.. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులకు మిగతా 3లో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

▸ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

▸ ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు







**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఆగస్టు 15) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్‌లో శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. పండుగ వాతావర ణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా 2లో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు













మొదటిపేజీ తరువాయి...

జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి (%ణూ=ూ%) పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్), లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్), ఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కె.జి.బి.వి. స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం, ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





















# ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టేలా పాలన



గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వేదికపై ఉన్న స్పీకర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలు

మొదటిపేజీ తరువాయి...

మెరుగుపరచడానికి జిల్లాలోని చెంచు జాతి వారికి 520 ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం రాష్ట్ర ప్రభుత్వం విజయాలలో మరో మైలురాయని , ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6 వేల 790 కోట్లు ఆదా అయ్యాయన్నారు. వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలో అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతుల కల్పనకు 7 కోట్ల 32 లక్షలతో అంచనాలు రూపొందించగా గత నెలలో శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతుకు మద్దతు ధర చెల్లించుట గురించి వికారాబాద్ జిల్లాలో గత యాసంగిలో మొత్తం 13 వేల 877 మంది రైతుల నుండి 98 వేల 343 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 230 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని అలాగే సన్న రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతను తీర్చిదిద్దేందుకు తాండూరు, వికారాబాద్ మరియు మర్పల్లి ఐటిఐ లను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడానికి 23 కోట్లతో నిర్మిస్తున్న భవనాలు పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 19 పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య భోధనను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగిందని జిల్లాలో వివిధ శాఖలలో మొత్తం ఒక వెయ్యి 620 నూతన ఉద్యోగాలు నియామకాలు చేపట్టామని తెలియజే యుటకు సంతోషిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 55 కోట్ల రూపాయల వ్యయంతో 17 కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్లు మంజూరు కాగా, తాండూర్, దౌల్తాబాద్ మండలాలలో 2 సబ్ స్టేషన్లు ఉపయోగంలోకి రాగా, మిగతావి పురోగతిలో ఉన్నా యని తెలిపారు. జిల్లాలోని ఒక వెయ్యి 129 అంగన్ వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళ లు, చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కు పోషక ఆహారం, కోడిగుడ్లు, పాలు ఇవ్వబడుతు న్నాయని, జిల్లాలో కొత్తగా 51 అంగన్‌వాడీ భవనా లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. జిల్లా లో మొత్తం 1, 909 సూక్ష్మ, చిన్న, మధ్యస్థ, మెగా పరిశ్రమలు 2 వేల 319 కోట్ల పెట్టుబడులతో స్థాపించబడి 7 వేల 639 మందికి ఉపాధి కల్పించబ డుతుంది అని తెలిపారు. 2025-26 వనమహోత్స వ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీశాఖ ద్వారా ఇప్పటివరకు 30 లక్షల మొక్కలు నాటారని, 2 కోట్ల రూపాయలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సందర్శకుల సౌకర్యార్థం నాలుగు కాటేజీలతో పాటు నైట్ క్యాంపింగ్, జంగిల్ సఫారీ వసతులు అనంతగిరి లో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. అనంతగిరి గుట్టను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 7 వేల 327 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందని, జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



# రెపరెప లాడిన మువ్వన్నెల జెండా





మొదటిపేజీ తరువాయి... జోహార్లు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి "తెలంగాణ రైజింగ్-2047" లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్థిక, సామాజిక, పరిపాలనా రంగాల్లో కృషి చేస్తున్నామని చెప్పారు. గృహజ్యోతి, రేషన్ కార్డులు, సన్న బి య్యం, విద్యా-వైద్యానికి ప్రాధాన్యం, బస్తీ దవాఖానాలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు.

**సమరయోధురాలు జానాభాయ్‌కు ఘన సత్కారం:**
వేడుకల్లో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధురాలు జానాభాయ్ ను డా. కేశవరావు, కలెక్టర్ మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి, పూల బొకేతో సత్కరించారు.

**విభాగాల స్టాళ్ల పరిశీలన:** సెర్ప్, విద్యుత్ శాఖ, పౌరసరఫరాలు, మెప్మా, గృహనిర్మాణం, విద్యాశాఖ, సమగ్ర శిక్ష వంటి విభాగాల స్టాళ్లను కలెక్టర్ మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లతో కలిసి పరిశీలించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి:**
బీసీ వెల్ఫేర్ కీసర, జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ మేడిపల్లి, ఎస్సీ వెల్ఫేర్ ఉప్పల్, సిరినిటీ స్కూల్ కీసర విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నా యి. ప్రధాన అతిథి చేతుల మీదుగా వారికి మెమెంటోలు అందజేశారు.

**ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు:**
ఉద్యోగ ధర్మంలో విశిష్ట సేవలందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి కలెక్టర్ మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డీఈఓ విజయకుమారి, పరిపాలన అధికారి రాంమోహన్, డీఆర్డీఓ పీడీ కాంతమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సీ ఉమా గౌరి,కీసర, మల్కాజిగిరి ఆర్డీవో లు ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్,ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీఐ భీమ్ కుమార్‌కు ప్రశంసా పత్రం



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వికారాబాద్ సీఐ భీమ్ కుమార్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## స్పీకర్ చేతుల మీదుగా టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్‌కు ప్రశంసా పత్రం



వికారాబాద్ , మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): పూడూరు మండల ఎంపీడిఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ వికారాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ప్రశంసా పత్రం అందుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
16 ఆగష్టు 2025

# రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా...



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15)** ః చేవెళ్ల మండలంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మువ్వెన్నల జెండాలు రెపరెపలాడాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల మేజిస్ట్రేట్ ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జీ ఉపాధ్యాయ విజయ్ కుమార్, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో చంద్రకళ, ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ కిషన్, పురపాలక కార్యాలయం వద్ద కమిషనర్ వెంకటేశం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ హిమబిందు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద కృష్ణయ్య, చేవెళ్ల పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ శ్రీధర్‌భూపాల్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడీ సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, మిషన్ భగీరథ, ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు, సీపీఐ కార్యాలయం వద్ద కార్యదర్శి సత్తిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించారు. చేవెళ్ల మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు చాన్‌పాషా, మల్లేష్, రామస్వామి, మాణిక్యరెడ్డి, సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, పడాల రాములు, ప్రభులింగం, గుండాల రాములు, లియాఖత్ తదితరులు ఉన్నారు.



సొసైటి కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న చైర్మెన్

# ఉత్తమ సేవలకు ప్రశంసలు

● సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత



ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకుంటున్న తహసీల్దార్ ఎంవివి ప్రసాద్

**మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 15)** : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌ను పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బంధువులు, కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

**★ ఏపీఎం శోభ, సీసీ వరలక్ష్మికి ఉత్తమ సేవా అవార్డు**

మండల ఎపీఎంగా ఉత్తమ సేవలందిచినందుకు గానూ ఏపీఎం శోభ, సీసీ వరలక్ష్మి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రస్తుతం శోభ మాడ్గుల మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు.



ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏపీఎం శోభ, సీసీ వరలక్ష్మి



ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా ప్రశంసా పత్రం అందుకుంటున్న బీరప్ప

**★ ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా బీరప్ప**

మంచాల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బీరప్ప ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



పిఏసిఎస్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న చైర్మెన్ హన్మంత్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 15) : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పిఏసిఎస్ భవనం ఎదుట చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ కార్యాలయం మీద తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈవో రాందాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు శ్రావణ్ కుమార్, దీప్తి ప్రియాంక, కస్తూరిబా వసతి గృహంలో ఎస్ఓ శ్రీలత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎవో శ్రీలత, మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధికారులు జెండాలను ఎగురవేశారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పూర వీధుల్లో త్రివర్ణ పతాకాలను చేత పట్టుకొని జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో బాలశంకర్ తదితరులు

## శివాజీ విగ్రహం వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**
జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ చత్రపతి శివాజీ విగ్రహం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీరామ కాలనీ చత్రపతి శివాజీ విగ్రహం వద్ద స్థానిక మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, ప్రశాంతి శ్రీధర్ గౌడ్, దూడల సుధాకర్ గౌడ్, గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి, చిన్నారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తాటి మహేష్, బబ్లు, మారుతి, యువన్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**
జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న యంజాల అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అతని అంత్యక్రియల నిమిత్తం జల్ పల్లి శ్రీరామ పొదుపు సంఘం తరపున 50వేలు, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ పొదుపు సంఘం సభ్యులు వై మహేందర్, పి యాదగిరి, వై జగన్, వై వినోద్, కుమార్, మహేష్, శివకుమార్, రవీందర్, వై కృష్ణ, దానయ్య, మాజీ కౌన్సిలర్ బి యాదగిరి, ఎస్.కె అఫ్జల్, శ్రీనాథ్, రాకేష్, శ్రీధర్, మున్సిపల్ సనిటేషన్ అధికారి శ్రీనివాస్, మోయిన్ బాబా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవం: వై అమరేందర్ రెడ్డి



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** దేశంలో అప్పటి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు దేశ స్వతంత్ర దినోత్సవం అని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా యేలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మి శెట్టి మనోహర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ భాను ప్రసాద్, భీమగిరి రాజు, సత్యనారాయణ, వై.వి.రెడ్డి, ఉమేష్, చక్రధర్ రావు, సురేందర్, ప్రవీణ్, కృష్ణ, మహేందర్ కుమార్, నరేందర్, లక్ష్మీకాంత్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా జరుపుకున్న స్వాతంత్ర దినోత్సవవేడుకలు

● జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● ఎక్కడ చూసిన రెప రెప లాడిన జెండాలు

జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 15)** తాండూరు పట్టణంలో శుక్రవారం నాడు స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఎక్కడ చూసిన పండుగ వాతావరణం నెలకొని జాతీయ జెండాలు రెప రెప లాడాయి. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వివిధ శాఖ ల అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి వేడుకల్లో పాల్గొని పలు చోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు పలు చోట్ల జెండాలను ఎగురావేసి, ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. టౌన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఎస్ పి కార్యాలయంలో డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ సంతోష్ కుమార్‌తో పాటు వివిధ కార్యాలయాల దగ్గర ఆయా శాఖల అధికారులు జెండాలు ఎగురావేశారు అలాగే బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర ఆ పార్టీ సీనియర్ నేత విట్టల్ రెడ్డి, వివిధ పార్టీల కార్యాలయాల దగ్గర ఆ పార్టీ ల నేతలు జెండాలు ఎగురావేశారు.

# గౌతపూర్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవంలో వేడుకలు...



● విద్యార్థులకు బూట్లు, షూ, టైలు పంపిణీ ● పాల్గొన్న నాయకులు రాజప్ప గౌడ్, పటేల్ సాయి రెడ్డి, జే.నాగప్ప, రామచంద్రారెడ్డి

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15 ): 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌతపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు లీలావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే.నాగప్ప, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు రామచంద్రారెడ్డి పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం రాజప్ప గౌడ్ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా తన వంతు సహాయంగా బూట్లు, షూ, టై, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడిగేడుతున్న స్వాతంత్ర భారతంలో నేటి బాలలే రేపటి పౌరులు సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శి పక్రోజి, గ్రామ పెద్దలు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయ బృందం సుశీల, ఉమారాణి, రమాదేవి, మాధురి, కల్పన, గ్రామా యువజన సభ్యులు, గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్రం

● ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు ● జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ,



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 15:** ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని పీర్జాదిగూడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం 79 వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి సత్యనారాయణ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో ఒక మైలురాయి అని, భారత పౌరులు స్వేచ్ఛ వాయువులు పీల్చిన గొప్ప రోజని, ఎందరో మహనీయుల త్యాగ ఫలితాంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నగరపాలక సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం అధికారులుగా మా బాధ్యతను నెరవేరుస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్ కోర్ట్స్ పంపిణీ చేశారు.కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టీ ఎస్ ఎన్ త్రిల్లేశ్వర్ రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్ ,డి ఈ సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎ ఈ వినీల్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవసమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం...

● మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 15:** నవసమాజ నిర్మాణం కోసం పాత్రికేయులుగా మన కర్తవ్యాలను ముందుకు తీసుకుపోయేందు కృషి చేయాలని మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్యూరి ఎల్లయ్య మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర కీలకమైందని, పత్రిక విలువలను కాపాడేందుకు జర్నలిస్టులుగా మనం పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందరయ్య, కోశాధికారి మరాటి మల్లేష్,ఉపాధ్యక్షుడు చింత రమేష్,సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,నిరుడు అంజన్ కుమార్,సభ్యులు ఎన్.రాము యాదవ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, బూష గణేష్,శేరి కరుణాకర్ రెడ్డి,జంగా నరేందర్ యాదవ్, బైరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ 2వ డివిజన్లో ఘనంగా "స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

● వివిధ కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 15:**
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ పాల్గొని ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్,సుదర్శన్ నగర్ కాలనీ, సూర్యోదయనగర్, ధరణి కాలనీ,బాపూజీ నగర్,అమ్మ ఒడి అనాధాశ్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని కాలనివాసులు కాలనీల అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

● మహనీయుల ఆశయాలను మరవద్దు

● సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి




**పూడూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** ఎందరో అమరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. 79వ,స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిపిఓ జయసుధ,తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భరత్ కుమార్ గౌడ్, రైతు వేదిక భవనం నందు వ్యవసాయ అధికారి తులసీరామ్,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సాయి రెడ్డి,చెన్గోముల్ పిఎస్ లో ఎస్సై భరత్ కుమార్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసి లతో కలిసి జాతీయ జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పాండు,నాయకులు నరసింహా రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి, తాజుద్దీన్,సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ కార్యదర్శి ఖలీల్ పాషా, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


జాతీయ పతాన్ని ఆవిష్కరించిన ఎంపీడీవో


కొత్తూర్ గ్రంథాలయం జెండా ఎగురవేస్తున్న చైర్మన్


మండల కేంద్రంలో జాతీయ పతాకం ఆవిష్కరణ


బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**కందుకూర్,మేజర్‌న్యూస్( ఆగస్టు 15):**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలు,బ్యాంకులు,ప్రభుత్వ కార్యాలయాలు,వివిధ సంస్థల కార్యాలయాలలో జాతీయ పతాకం ఆవిష్కరించారు

– రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ సూరజ్‌కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

– మండల రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ కె. గోపాల్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాల్దార్,ఆర్ఐలు, నెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.సరిత జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో, సూపరిండెంట్, ఎంపీవో, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

– పోలీస్టేషన్‌లో సీ.ఐకే. సీతారాం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమమంలో ఎస్ఐలు హెడ్‌కానిస్టేబుల్స్,కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

– పిఏసిఎస్ సొసైటీలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, ఆనంద్, న ర్సింహ, పాండురంగారెడ్డి, వెంకటేష్, యశోద, అంజమ్మ,సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి,నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

– వివిధ పాఠశాలలు,కళాశాలలో ప్రధానోపాధ్యాయులు.ప్రిన్సిపాల్ జాతీయ పతాకం ఎగురవేశారు. నోబుల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.కొండల్‌రెడ్డి జాతీయ పతాక ఎగురవేశారు. హైదరాబాద్ టెక్నో స్కూల్‌లో ప్రిన్సిపాల్ రఘురామ్‌రెడ్డి, శ్రీనికేతన్ మట్ట శారద జెండా ఆవిష్కరించారు.

– దెబ్బడగూడ వివేకనంద యువజన సంఘం అధ్యక్షులుగా నియమితులైన కొంతం జంగారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్ట రాజేందర్‌రెడ్డి, వివేకనంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

– ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. – బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి మువ్వెన్నల జెండా ఆవిష్కరించారు.

– బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

– నేదునూరులో ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాకం ఆవిష్కరణ

– కొత్తూర్ సామాజిక గ్రంథాలయంలో చైర్మన్ శ్రీనివాస్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

– కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.

– కొత్తగూడ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని చిన్నారులు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారులు


బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

# ప్రతి విద్యార్థిలో దేశభక్తిని పెంపొందించాలి

**– నేషనల్ కమీషనర్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డాక్టర్ సుకుమారా**

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15):**

పాఠశాల స్థాయి నుంచే ప్రతి విద్యార్థిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు దేశభక్తిని పెంపొందించాలని నేషనల్ కమీషనర్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డాక్టర్ సుకుమారా సూచించారు. కేశంపేట మండల కేంద్రంలోని ఎడ్యుకాజ్ అకాడమి స్కూల్ నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ఢిల్లీ నుంచి వచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రతి మనిషిలో దేశంపై భక్తి ఉన్నప్పుడే దేశం అన్నివిధాలుగా ముందుకు సాగుతుందని, ప్రతి పౌరుడు సంఘం పట్ల సమాజం పట్ల భాధ్యతగా వ్యవహరిస్తాడని అన్నారు. దేశభక్తి కలిగిన ప్రతి విద్యార్థి తన జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు దేశాభివృద్ధికి పాటు పడతాడని అన్నారు. అనంతరం విద్యార్థులను సైనికుల వేశధారణలో స్వాతంత్ర వేడుకల్లో పాలు పంచుకున్న విద్యార్థులను, యాజమాన్యం, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్లు నిరంజన్ శాస్త్రి, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కేశంపేట ఎడ్యుకాజ్ అకాడమి స్కూల్‌లో విద్యార్థులకు మెడల్ అందజేస్తున్న నేషనల్ కమీషనర్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డాక్టర్ సుకుమారా


ఎడ్యుకాజ్ అకాడమిలో సైనికుల వేశధారణలో ఉన్న విద్యార్థులతో డాక్టర్ సుకుమారా

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు.

**బాలాపూర్, మేజర్‌న్యూస్(ఆగస్టు 15):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహేశ్వరం నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి,దీప్లాల్ చౌహాన్, శ్రీను నాయక్, అనిల్ కుమార్ యాదవ్, లావణ్య బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, బొక్కా రాజేందర్ రెడ్డి, రజాక్, సునీత బాలరాజ్, రామన్, నవీన్, భరత్, దయానంద్, గోపి యాదవ్, భూపేష్ గౌడ్, విజయలక్ష్మి, గీత, వెంకటేష్, గిరి, రాజు, అంజయ్య, మాధవి, అండాలు, స్నేహలత, మాధవి, లత శేఖర్, స్వప్న, మాదరి రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో
# స్వాతంత్ర సంబరాలు


నాదర్గుల్ రైతు సహకార సంఘం సమక్షంలో స్వాతంత్ర సంబరాలు.

**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు15):** 79 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం నాదర్ గుల్ కార్యాలయం నందు చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్స్ పెత్తుల్ల పుల్లా రెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, యెల్చాల సుదర్శన్ రెడ్డి, తిరుపతి గిరిరాజ్, పెద్దబావి మోహన్ రెడ్డి, చిగిరింత శ్రీరాం రెడ్డి, సెక్రటరీ పిండి నారాయణ రెడ్డి, సంఘ సిబ్బంది , రైతులు హాజరయ్యారు.

## భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుల
# ఆశయాల ఫలితం స్వాతంత్రం

● లార్డ్స్ స్కూల్ లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 15):**బడంగ్ పేట్‌లోని లార్డ్స్ స్కూల్‌లో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ స్కూల్లో విద్యార్థులు భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుల ఆశయాలకు అనుగుణంగా , ప్రజాస్వామ్య విలువలను సూచిస్తూ నృత్య కార్యక్రమ ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను అమితంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అని, దాని సమగ్రతను కాపాడాలని, అపుడే దేశ గౌరవం పెరుగుతుంది అని అన్నారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భారత దేశం 79 వసంతాలలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, వ్యావసాయికంగా, విద్యారంగంలో దినదిన ప్రవర్ధమానమై ప్రపంచ పటంలో శోభాయమానంగా విరాజిల్లుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్లు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి,ఇంచార్జి రేఖా సాగర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో వాడ వాడన పంద్రాగష్టు వేడుకలు

● వేడుకల్లో పాల్గొన్న నాయకులు అధికారులు


బాలుర వసతి గృహం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ రతన్‌సింగ్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 15)ః పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, మంబాపూర్, ఇందూరు, నాగులపల్లి, గోపాల్‌పూర్, మారేపల్లితండా, కందనెల్లి, అడ్కిచెర్ల,జనగాం, మారేపల్లి, రుద్రారంతో పాటు పలు గ్రామాలల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తహసీల్ధార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, బాలుర వసతి గృహంలో ఎంపీడీఓ రతన్‌సింగ్, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ నర్సింగ్‌రావు, పెద్దేముల్ పోలీస్ స్టెషన్‌లో ఎస్ఐ వేణుకుమార్,తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ లక్ష్మారెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద పంచాయతి కార్యదర్శి లాలప్ప, రైతు వేధికల్లో మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రఘు వీర్, గ్రాంధాలయంలో కృష్ణ, ఉపాధి హమి కార్యాలయంలో ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వేతతో పాటు పలు శాఖల కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయతి


పెద్దేముల్ తహసీల్ధార్ కార్యాలయం ముందు
జెండా ఎగురవేస్తున్న ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్


ఎంపీడీఓ కార్యాలయం ముందు జెండా ఎగురవేస్తున్న మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ

కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు, సంబందిత అధికారులు మువెన్నల జెండాలను ఎగురవేశారు.కాగ వర్షాలు కురియడంతో ఆయా పాఠశాలల వద్ద ప్రదానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జెండా కార్యక్రమంలో తప్పకుండా పాల్గోన్నాలన్నారు.అంతేగాకుండా మండలంలోని వాడ వాడన పంద్రాగష్టు వేడుకలు ఘనంగా జరిగాయి.

# పెద్దేముల్ మండల అధికారులకు ఉత్తమ అవార్డులు

● మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ
● తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ● ఎంఈఓ నర్సింగ్‌రావు


వికారాబాద్‌లో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 15)ః పెద్దేముల్ మండల పలు శాఖల అధికారులు శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి , పరిగి శాసన సభ్యులు రాంమేహన్‌రెడ్డి చేతుల మీదుగా పెద్దేముల్ మండల ప్రత్యేకాధి కారి (తాండూరు మైన్స్ ఏడీ) సత్యనారాయణ, పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, మండల విద్యాధికారి నర్సింగ్‌రావుతో పాటు పలు శాఖల అధికారులు జిల్లా ఉత్తమ అవార్డులు


కలెక్టర్ , ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు
అందుకుంటున్న ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్

అందుకున్నారు. రాబోవు రోజుల్లో జిల్లాతో పాటు రాష్ట్ర అవార్డులు కూడ అందుకోవాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.దీంతో మండల ప్రజలు, రైతులు, పలు శాఖల అధికారులు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.


ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎంఈఓ నర్సింగ్‌రావు

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

● గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..● ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన అధికారులు..



**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 15)** మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో మువెన్నెల జెండా రెపరెపలాడింది.79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎమ్మార్వో కార్యాలయంలో వెంకటస్వామి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలీల,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ విఠల్,ఎంఈఓ రమేష్, కేజీబీవీలో మంగమ్మ,బాలుర బాలికల హాస్టల్,జాతీయ జెండాల పురస్కరించారు, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు,పాఠశాలలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల మండల శాఖ అధ్యక్షులు జాతీయ జెండాల ఎగురవేసి పండగ జరుపుకు న్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ రాజేందర్ రెడ్డి,అక్బర్ బాబా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ బిఆర్ఎస్ కెవిపిఎస్ వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు...

●పాల్గొన్న తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, నాయకులు



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి జన్మది న శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, రామ్ లింగారెడ్డి, కొత్లాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకు లు ప్రదీప్ రెడ్డి, శంషుద్దీన్, ప్రశాంత్ గౌడ్, శాంతప్ప, వెంకటేష్, గౌడి వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, చిన్నప్ప, ప్రశాంత్ దేశ్పాండే, పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా పటేల్ నరేందర్ రెడ్డి నియామకం...



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా పటేల్ నరేందర్ రెడ్డికి నియా మకం అయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... బిజెపి పార్టీ నా పై నమ్మకం ఉంచి ఈ హెూదా ఇవ్వ డం నాకెంతో గర్వకారణం వాటికి ఎల్లవేళలా పని చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని నా తోటి నాయకులకు పెద్దలకు కలుపుకొని వారి అడుగుజా డలో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొడంగల్ కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బలరాంనాయక్, సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


ఎంపీడీవో కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో ఉషశ్రీ


సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి...

## –అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్


జాతీయ గీతం ఆలపిస్తున్న అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15) :** మహనీయుల అడుగుజాడల్లో ప్రతి నడవాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ సూచించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి కళలాను సాకారం చేయాలన్నారు. అనంతరం బుద్ధ విహార్‌లోని బుద్ధ విగ్రహానికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు బ్యాగరి రాములు, బ్యాగరి శ్రీనివాస్, మద్దెల జంగయ్య, బ్యాగరి శ్రీనివాస్, బురాన్ రవీందర్, బురాన్ సత్యానందం, సున్నపు రమేష్, తలారి శివకుమార్, కుర్మప్రసాద్, మహేష్, రవీందర్, పద్మరావు, యాదయ్య, కుమార్, బ్యాగరి అజయ్, ప్రవీణ్, రమేష్, సురేష్, గోపాల్, కుమార్, అరుణ్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్‌లో ప్రతిభ కనబరచిన

## బోయిని మమతను..అభినందించిన స్పీకర్,జిల్లా కలెక్టర్



**యాలాల,మేజర్‌న్యూస్(ఆగస్టు15):** మండలం పరిధిలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన బోయిని ఆర్ఎంపీ డాక్టర్ సాయిలు కూతురు మమత ఇంటర్మీడియట్‌లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్,రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు 79వ స్వాతంత్ర దినోత్సవ జిల్లా వేడుకలలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం నగదును ప్రోత్సహాంగా అందజేశారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిల సమక్షంలో ఉత్తమ ప్రతిభా కనబరచిన వారిని అభినందించి..ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ అభినందనలు పొందడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాల కారణంగా కాలనీలలో స్థానిక ఎమ్మెల్యే పర్యటన



**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు15):** మీర్ పేట్ వివిధ ముంపు ప్రాంతాల కాలనీలలో నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలా నగర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు కాలనీలలో నీరు నిలిచిపోయి ఇళ్లలోకి చేరిందని కాలనీ వాసుల ఆవేదనను స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారాన్నికీ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంబంధిత సంఘాల అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు వెంబడి ఉన్నారు.

# వీరాంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్థంబ ప్రతిష్టాపనలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





పెద్దేముల్‌తండాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహం , ధ్వజ స్థంబం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12)ః** పెద్దేముల్ మండల పెద్దేముల్ తండాలో రెండు రోజుల పాటు జరుగు ఆంజనేయ స్వామి విగ్రహ – ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌తో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దేముల్ తండాల్లో నూతనంగా వీరాంజనేయ స్వామి దేవాలయం , విగ్రహ పత్రిష్టాపన, ధ్వజ స్థంబ ప్రతి ష్టాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌తో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ధారాసింగ్ కుటుంబ సభ్యులకు అభినందించారు. పట్టణాలకు ధీటుగా పల్లెల్లో కూడ భక్తి భావం పరుగుతుందన్నారు. అనంతరం ధారాసింగ్ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం



ప్రసాద్‌తో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


సన్మానం చేస్తున్న ధారాసింగ్ కుటుంబ సభ్యులు



స్వాసంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సలహాదారులు, వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా టెక్నికల్ మేనేజర్ కె.రఘు.

## ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలికి కలెక్టర్ ప్రశంస..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా నాగారం మున్సిపాలిటీ రాంపల్లి విభాగానికి చెందిన స్వీపర్ మీసాల పోచమ్మ ప్రశంస పత్రం అందుకుంటూ.. కీసర, మేజర్ న్యూస్(ఆగస్టు,15):

## స్పీకర్, కలెక్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశాంత పత్రం అందుకున్న మైనింగ్ ఏడి సత్యనారాయణ...



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15) :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా యంత్రాంగం గుర్తించి స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలను అందిస్తారు.అందులో భాగంగా మైనింగ్ ఏడి సత్య నారాయణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.

## శ్రీ నేతాజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు

కొడంగల్, ఆగస్టు 15 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వంశీ, కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# వాడవాడలా త్రివర్ణ పతాకం

కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 15):
79వ ““స్వాతంత్ర్య దినోత్సవం “ పురస్కరించుకొని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ N.వెంకట్ రెడ్డి “జాతీయ జెండా” ఆవిష్కరణ చేయడం జరిగింది. శుక్రవారం నాడు స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని దమ్మాయిగూడ అన్ని వార్డు కార్యాలయాలలో (పూర్వపు గ్రామపంచాయతీలో) “జాతీయ జెండా” ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య సమరయోదులకు నివాళులు అర్పించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ లో పనిచేయుచున్న అన్ని విభాగాల వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి, మాజీ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత, మాజీ కౌన్సిలర్లు, మాజీ వార్డు మెంబర్స్, మాజీ కో ఆప్షన్ సభ్యులు, నాయకులు ముప్పా రామారావు, రామారం శ్రీహరి గౌడ్,డీ ఈ ఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేషం, కీసర పంచాయతి సెక్రటరీ గంగన్న,చీర్యాల పంచాయతి సెక్రటరీ నారాయణ గౌడ్,



సానిటరీ ఇన్స్ పెక్టర్ ప్రభు, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ రాం రెడ్డి,జూనియర్ అసిస్టెంట్స్,వార్డు ఆఫీసర్స్ ,కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ కామాటి సిబ్బంది పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్యాగధనుల ఫలితంగానే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నాము..



మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 15:
త్యాగధనుల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారని, పీర్జాదిగూడ నగర మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్

- పీర్జాదిగూడ నగర మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్ గౌడ్
- వెంకటరమణ హిల్స్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి

కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని వెంకటరమణ హిల్స్ కాలనీ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రగతి, ఐక్యత కోసం ప్రతి భారత పౌరుడు పాటుపడాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య దేశంలో మువ్వెన్నెల జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ హిల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులకు ఉత్తమ అవార్డులు...



మోమిన్ పేట్ ,మేజర్ న్యూస్ (ఆగస్ట్ 15):
భారత స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఎంపీడీవో విజయలక్ష్మి తో పాటు ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ రాజ మల్లయ్య ,ఏపీవో శంకర్, పంచాయతీ కార్యదర్శి మాధవి నలుగురు అధికారులకు ఉత్తమ అవార్డు లభించింది.వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశాంశ పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల కు వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను పొందెందుకు కృషి చేసినందుకు ఉత్తమ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకే ప్రభుత్వ కార్యాలయాల పర్యవేక్షణ పట్ల అవార్డు రావడం జరిగింది. అన్నారు ప్రభుత్వ ఉద్యోగతను ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో పనిచేసి ప్రజల మెప్పు పొందడమే తన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

## తాండూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు**



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తాండూరు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వాధికారులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. మైనింగ్ కార్యాలయంలో ఏడి సత్యనారాయణ,ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి అబ్దుల్ సత్తార్ ,తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తారా సింగ్, ఏటిఓ కార్యాలయం లో ఏటిఓ వెంకట్రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి ఏడి, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిఈ తేజ



బాబు, సిడిపిఓ కార్యాలయంలో సూపర్వైజర్, నిర్మల, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ ఈ ఈ కార్యాలయంలో రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవీన ఆదర్శ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రవి, పూజ, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో జెండాను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు

## ఉత్తమ పశువైద్యాధికారిగా డాక్టర్ నోహ



కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): ఉత్తమ పశు వైద్య సేవలు, పశు సంరక్షణ, వైద్య సేవల్లో విశేష కృషిని గుర్తించి కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహాకు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు లభించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆయన ఉత్తమ అధికారిగా ప్రశాంస పత్రం అందుకున్నారు. డాక్టర్ నోహ్ ఉత్తమ అధికారిగా ప్రశాంస పత్రం అందుకోవడంతో అధికారులు, పశువైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, బుయ్యాని మనోహర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో శ్రీనివాస్.



దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 15):దౌల్తాబాద్ మండల ఎంపీడీవో గ పని చేస్తున్న ఎంపిడివో శ్రీనివాస్ ఉత్తమ మండల పరిషత్ అధికారిగా ఎంపికయ్యారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమం లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. ఎస్పీ నారాయణరెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● కూభ్యతాండ మాజీ సర్పంచ్ నేనావత్ లక్ష్మిభవానిసింగ్ చొరవతో ఎంపిపిఎస్‌లో చేరిన విద్యార్థులు ● విద్యార్థులకు రూ.25వేలతో దుస్తులు సమకూర్చిన బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి, నాయకులు నరేందర్‌నాయక్ ● విద్యార్థులకు బూట్లు సమకూర్చిన మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డిలు ● ఎంఇఓ సర్ధార్‌నాయక్ ప్రత్యేకచొరవతో ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక వాలీంటీర్, 30మంది విద్యార్థులతో కలకళలాడుతున్న కూభ్యతాండ ప్రాథమిక పాఠశాల


కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి


విద్యార్థులకు దుస్తులు, బూట్లు పంపిణీ చేస్తున్న దాతలు, నాయకులు

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 15):** ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్య లభిస్తుందని మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు మోజులో పడి గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు లక్షల రూపాయల ఖర్చుతో తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరెట్ పాఠశాలలకు పంపుతున్నప్పటికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులతో పోటీ పడలేకపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కూభ్యతాండలోని ప్రభుత్వ పాఠశాలలో గతకొంత కాలంగా విద్యార్థులు అంతంత మాత్రంగా వుండగా మాజీ సర్పంచ్ నేనావత్ లక్ష్మిభవానీసింగ్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి 30మంది చిన్నారులను పాఠశాలలో చేర్పించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యాబోధనకు సహకరించాలని మాజీ సర్పంచ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు నేనావత్ నరేందర్‌నాయక్, తాండవాసులు మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన ఆర్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుండి ఇద్దరు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కూభ్యతాండ పాఠశాలకు కేటాయించారు. బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేనావత్ నరేందర్‌నాయక్‌లు 25వేల రూపాయల సొంత నిధులతో పాఠశాల విద్యార్థులకు అవసరమైన డ్రెస్ కోడ్ దుస్తులు సమకూర్చగా, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డిలు సొంత నిధులతో విద్యార్థులకు బూట్లు సమకూర్చారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి, ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, కూభ్యతాండ మాజీ సర్పంచ్ నేనావత్ రక్కిబాష నాయక్, స్థానికులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు విద్యార్థినీ, విద్యార్థులకు దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు దీప్లానాయక్, స్థానిక నాయకులు జబ్బార్, సురేష్, సూర్యుడు, రవి, నరేష్, బాలు, లోక్య, రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా భారత స్వాతంత్రదినోత్సవ వేడుకలు


పాలశీతలీకరణ కేంద్రం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న విజయడైరీ చైర్మన్


సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట జాతీయ జెండాకు వందనసమర్పణలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 15):** మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో శుక్రవారం భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆయా శాఖల అధికారులు, గ్రామపంచాయతి కార్యాలయాల ఎదుట మాజీ సర్పంచ్‌లు, నాయకులతో కలిసి పంచాయతి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈసందర్భంగా మాడ్గుల పాలశీతలీకరణ కేంద్రం ఎదుట మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు, కె.పి డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, తహసీల్దార్ వినయ్‌సాగర్, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, మసన విష్ణునేత తదితరులతో కలిసి విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మాడ్గులలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంద్రాగస్టు దినోత్సవ వేడుకలకు మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, కెపి డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, మొక్తాల కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పణగావిం చారు. అదే విధంగా చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి, కలకొండ రైతువేదిక వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతిలలో నిర్వహించిన స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగష్టు 15):** జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక పొదుపు సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, సంఘం అధ్యక్షులు మస్నా రవికుమార్, సలహాదారులు గుర్రం ధనరాజ్, వడగచర్ల పరమేష్, ఉపాధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, గుద్దేటి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేష్, కోశాధికారి కె శ్రీకాంత్, సహాయక కార్యదర్శి పున్న విష్ణు, పాలాది శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు రమ్య, నరేష్, సాంబశివుడు, అప్పం కృష్ణ, మేకల మురళి, నామని కృష్ణ, ఖడ్గం శ్రీహరి, రాజు, బోడ హరికృష్ణ, రమేష్, తిరుపతయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో తిరంగా యాత్ర


తిరంగా యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 15):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో తిరంగా యాత్ర చేపట్టారు. ఈయాత్రలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చార్మినార్ ఆలయంలో పూజలు చేసిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ సామాజిక సంఘకర్త ఘనాటే రాజు చార్మినార్ ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చంద్ర ప్రకాష్ ఆయనను ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వివవేకనంద యూత్ అధ్యక్షులుగా కొంతం జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 15): మండలంలోని దెబ్బడగూడ వివేకనంద యువజన సంఘం అద్యక్షులుగా కొంతం జంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాజీ అధ్యక్షులు కళ్లెం సుధాకర్‌రెడ్డి ప్రతిపాధించగా సభ్యులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్ట రాజేందర్ రెడ్డి, వివేకనంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కేశంపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు


తాసీల్దార్ కార్యాలయం ముందు జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ ఆజం అలీ

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15):** కేశంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ ఆజం అలీ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరహరి, ప్రభుత్వ కార్యాలయాల్లో సంభంధిత అధికారులు, గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్బంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. అధికారులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో జెండావిష్కరణ అనంతరం ఎస్ఐ రాజకుమార్, పోలీసు సిబ్బందితో సీఐ నరహరి

# సామాజిక సేవ చేసే వారిని అందరు ప్రోత్సహించాలి

● సేవ చేసే వారిని పోత్సహిస్తే అందరిలోను మంచి ఆలోచనలు వస్తాయి. ● పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ● పలు శాఖల అధికారులకు ఎమ్మార్వో సన్మానం



పెద్దేముల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 15)ః
సామాజిక సేవ చేసే వారిని అందరు ప్రోత్సహిస్తే అందరిలోను మంచి ఆలోచనలు వస్తాయని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సం సందర్భంగా పెద్దేముల్ మండలంలో విధులు నిర్వహించే పలు శాఖల ఉద్యోగులకు , గ్రామాలల్లో విధులు నిర్వహించే బీయల్ఓలకు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్లకు, అంగన్‌వాడీ టీచర్లకు,వైద్య శాఖ ఏఎన్ఎం, ఎంఆర్సీ సిబ్బందికి, గ్రామాలల్లో ఉండే డీలర్లకు, సమాజంలో తమ వంతు కృషి చేసి రోడ్ల మరమ్మత్తులకు సహకరించిన సామాజిక కార్యకర్తలకు ,మండల పత్రిక విలేకరులకు, (ప్రింట్ అండ్ ఎలట్రానిక్ మిడియా)తో పాటు పలు శాఖల మండల అధికారులకు పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్‌తో పాటు మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ రతన్‌సింగ్, డిప్యూటి తహసీల్ధార్ శ్రీనివాస్, ప్రాథమిక వైద్యాధికారి స్వేత , విద్యాధికారి నర్సింగ్‌రావుతో పాటు పలువురు ఘనంగా సన్మానం చేశారు. తమకు జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్ధార్ అవార్డు వచ్చినప్పటికి తనతో పనిచేసే ఉద్యోగలతో కలసి పాల్గోనే సమావేశం , వారికి ఇచ్చె అవార్డుల ద్వారనే తనకు ఎంతో సంతోషం కలుగుతుందని తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు.ప్రతి ఒక్కరిలో ఈ అవార్డు మరింత భాద్యతతో పనిచేయడానికి దోహదపడుతుందని కింది స్థాయి ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా కొత్త ఒరవడితో మండల స్థాయిలో అవార్డులు ఇవ్వడం అనేది పెద్దేముల్ తహసీల్ధార్ వల్లనే సాధ్యమయిందని పలువురు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో కేవలం తన విధి నిర్వాహణనే కాకుండా సమాజం పట్ల బాద్యతతో పనిచేయాలని , ప్రజలతో మమేకం కావాలని వారి సమస్యలను , వారి పనులను చక్కబెట్టి మన ఉద్యోగ దర్మం కాపాడాలన్న తన కోరిక అన్నారు.ఈర్చ , ద్వేశ్యం వదలి పెట్టి అభిమాన పూర్వకంగా సమాజంలో అందరు కలసి మెలసి జీవించాలన్నారు. కింది స్థాయి ఉద్యోగులను గుర్తించి వారి సేవలకు గాను తగిన రీతిలో సత్కరించడం ఉన్నతాధికారులు బాద్యతగా తీసుకుంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.సామాజిక చేస్తున్న వారిని ప్రోత్సహిస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు చేసే ఆలోచన అందరిలోను కలుగుతుందన్నారు.ప్రజలందరు స్వేచ్చగా జీవించడమే స్వాతంత్ర దినోత్సవ పరమార్ధమన్నారు.అసమానతలు నిర్మూలించడానికి, సమానత్వమును నెలకోల్పడానికి ప్రతి ఒక్కరు చిత్త శుద్దితో ముందడుగు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, వైధ్య, అంగన్‌వాడీతో పాటు పలు శాఖల అధికారులు ఆర్ఐ సైమాన్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఉపాధి హమి పోగ్రాం అధికారి నర్సిములు, మహేష్, బసంతురెడ్డి, అవినాష్, ముస్తాఫా,హరీష్, శ్రీను , ఈసీ క్రిష్ణతో పాటు తదితరులు పాల్గోన్నారు.



సామాసిక కార్యకర్త మహిపాల్‌రెడ్డి సన్మానం చేస్తున్న అధికారులు



బసంతురెడ్డికి సన్మానం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది



తహసీల్దార్‌కు సన్మానం చేస్తున్న వివిధ శాఖల అధికారులు

## పరిగిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 15).** పరిగి పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ , మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ వెంకటయ్య, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వెంకటేశ్వరీ, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ కరీం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్, సిఐ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(ఆగస్టు 15):మండలంలోని ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయంలో మరియు ప్రభుత్వ పాఠశాలలో మరియు పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి. ఎంపీడీవో శ్రీనివాస్. డిప్యూటీ తహసిల్దార్ చంద్ పాషా.మండల అధ్యక్షులు వెంకట్రావు.మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి.మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్.మాజీ జడ్పీటీసీ పకిరప్ప. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి. మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప. పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి. ఎంఈఓ వెంకటస్వామి.వెంకటప్ప.ఆశప్ప. మాజీ సర్పంచ్ శిరీష రమేష్.కొడువటి శంకర్. పిఎసిఎస్ డైరెక్టర్లు మలే అంజి సూరారం సాయిలు.మూతుల రాజు. పోలీస్ సిబ్బంది అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా సంతోష్ కుమార్



ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు తీసుకుంటున్న సంతోష్ కుమార్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**
ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంతోష్ కుమార్ ను జిల్లా పంచాయతీ అధికారులు ఎంపిక చేశారు. ఈ క్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిల చేతుల మీదుగా ఆయన ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచిందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఉన్నారు.

## మర్రిపల్లిగూడ స్వామి వివేకానంద యువజన సంఘం కమిటీ ఎన్నిక



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 15):
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మర్రిపల్లిగూడ స్వామి వివేనంద యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మర్రిపల్లిగూడ లోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగిన యూత్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాయ గోవర్ధన్, ఉపాధ్యక్షుడిగా మేకల మహేష్, ప్రధానకార్యదర్శిగా బాల కిషోర్, సంయుక్త కార్యదర్శిగా బి. హరికృష్ణ, కోశాధికారులుగా మేకల రాజు, మాయ మహేందర్ లను ఎన్నుకున్నారు. యూత్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు నూతన అధ్యక్షుడు మాయ గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15): కుల్కచర్ల మండల వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంతో మంది త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం : మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు15)** ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం తన కార్యకర్తలతో కలసి 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని వాడ వాడలా జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నరేంద ర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్స్, మేనేజర్ శ్రీధర్, డి ప్యూటి ఈఈ. సంజయ్, రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆర్.కె.సర్కిల్ వద్ద....**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని ఆర్.కె. సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని జాతియ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకొని వేడుకలు నిర్వహించారు. అనంతరం దేశం కోసం ప్రాణాలర్పించిన ఎంతో మంది మహనీయులను గుర్తుచేసుకున్నారు.

**నెక్నాంపూర్ కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో...**



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని నెక్నాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు రవికాంత్ ఆద్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.రాజు, ఆర్. నరేందర్, ఎ. వేణు, ఎ. నగేష్, బి. కుమార్, ఎ. భిక్షపతి, నరేష్, శంకర్‌సింగ్, కె. రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ నగర్, కెపిఆర్ కాలనీ, ప్రభుత్వ పాఠశాలలో...**



ఎంతో మంది త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 15 వార్డులో హనుమాన్‌నగర్ లో బుద్దోలు కావ్య శ్రీరామ్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఆద్వర్యంలో , మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్ నాయక్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ నవజ్యోతి యువజన సంఘం చైర్మన్ సాయిరెడ్డి, మర్రిచెట్టు వద్ద ఆటో యూనియన్‌లో మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి ఆద్వర్యంలో, కెపిఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. అంతేకాకుండా ప్రైమరి స్కూల్‌లో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్, ప్లె జోన్‌లను మాజీ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో స్థానికులు, నాయకులు, విద్యార్ధులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# గండిపేట్ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిగా కిరణ్.



నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాని ఆవిష్కరించిన కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి.





79వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల ను కిస్మత్పూర్ నారాయణ సి బి ఎస్ ఇ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.



పంద్రాగస్టు సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తమ ప్రాంతంలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేయవద్దని ర్యాలీని నిర్వహించిన కేకే నగర్ ఫేస్ 2 కాలనీ వాసులు.

**గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15) :**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గండిపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. గండిపేట్ మండల పరిధిలోని పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి. విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సర్టిఫికెట్లను అందజేశారు.



తిరుమల హిల్స్ లో స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన డి. ఈ. యాదయ్యకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత.

# మువ్వన్నెల జెండా రెపరెపలాడెను

## • జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**
జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 15ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, జల్ పల్లి కార్యాలయంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకట్రా మ్ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటి త్యాగ ఫలితమే... నేటి స్వతంత్ర దినోత్సవం

## • శ్రీ హర్ష టెక్నో స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**ఆనాటి మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవ వేడుకలని శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో స్కూల్ చైర్మన్ జాతీయ జెండాను ఎగరవేసి, విద్యార్థుల తో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్కూల్ విద్యార్థులు వివిధ నృత్య కళ నైపుణ్యాన్ని ప్రదర్శించి, అందరిని అలరించారు. మంచి కళను ప్రదర్శించిన విద్యార్థులకు స్కూల్ చైర్మన్ నిరంజన్, కర్రస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష బాలకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమిక్ డీన్ ఏ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వి స్వప్న, స్కూల్ అకాడమిక్ ప్రిన్సిపల్ జి ఎన్ విష్ణు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపేట పాఠశాలకు మైక్ సెట్ అందజేత



కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో మైక్ సెట్ అందజేసిన మల్లేష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15):**

కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ఎంపీటీసీ మల్లేష్‌యాదవ్ మైక్ సెట్‌ను అందజేశారు. పాఠశాలకు ఉదయం ప్రార్ధన సమయంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేకునేందుకు 35 వేల రూపాయలతో మైక్ సెట్‌ను అందజేసినట్లు మల్లేష్‌యాదవ్ తెలిపారు. మైక్ సెట్‌ను అందజేసిన మల్లేష్‌యాదవ్‌ను ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు జగదీశ్వర్, నవీన్‌కుమార్, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ జమాల్‌ఖాన్, నాయకులు నర్సింహ్మాయాదవ్. నరేష్‌యాదవ్, గణేష్‌గౌడ్, యాదయ్యగౌడ్, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా అధికారుల ప్రత్యేక ప్రతిభా గుర్తింపు

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి చేతుల మీదుగా అవార్డుల ప్రధానం


అవార్డ్ స్వీకరిస్తున్న డిఆర్వో హరిప్రియ


మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాష్


సెక్షన్ అధికారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**
**మేజర్ న్యూస్ (ఆగస్టు 15):**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విభాగాల ప్రతిభను గుర్తిస్తూ ప్రత్యేక మెరిటోరియస్ అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని, సిబ్బంది, అధికారులు సామాజిక, విద్యా, మహిళా సంక్షేమ, భూసంబంధిత రంగాల్లో చేసిన కృషికి అవార్డులు అందజేశారు.


మైండ్స్ అధికారి సైదులు

**అవార్డుల ప్రత్యేకత:**
ఈ అవార్డులు అధికారులు సమర్థత, సేవా ప్రామాణికత, ప్రజా సంక్షేమంలో చేసిన కృషిని గుర్తించి, వారిలో ప్రేరణ కలిగించడమే లక్ష్యం. జిల్లా పరిధిలో వారి కృషికి ఇచ్చిన ప్రాధాన్యత కారణంగా అవార్డుల ప్రాముఖ్యత మరింత పెరిగింది.

**ఉత్తమ అవార్డులు పొందిన జిల్లా అధికారులు:**
డి. విజయేందర్ రెడ్డి – అదనపు కలెక్టర్ (రెవెన్యూ)
జె.ఎల్.బి. హరి ప్రియ – జిల్లా రెవెన్యూ అధికారి
రమణా మూర్తి – ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్)
టి. జాన్సి రాణి – బీసీ డెవలప్‌మెంట్ అధికారి
శారదా సైదులు – మహిళా, శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్
ఉపేందర్ రెడ్డి – కీసర ఆర్డీవో
శ్యామ్ ప్రకాశ్ – మల్కాజిగిరి ఆర్డీవో,కలెక్టరేట్ ఏవో రాంమోహన్

కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుక ద్వారా అధికారులు ప్రజా సంక్షేమం, సమాజ సేవలో చూపిన అంకితభావం, నిబద్ధతకు గుర్తింపు పలకబడి, వారి కృషికి కొత్త ప్రేరణ అందింది. అవార్డుల ప్రదానోత్సవం లో జిల్లా అదనపు కలెక్టర్ లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి,డీసీపీ కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శిశు సంక్షేమ అధికారి శారద


కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి


జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి


కలెక్టరేట్ ఏఓ రామ్మోహన్

# స్వాతంత్ర్య స్ఫూర్తితో ఘన వేడుకలు

- గుండ్లపోచంపల్లి, మేడ్చల్, ఎల్లంపేట మున్సిపల్ పరిధుల్లో జాతీయ పతాక ఆవిష్కరణ




జాతీయ పతాకానికి వందనం చేసి, దేశభక్తి గీతాలు ఆలపించారు.

**మేడ్చల్,మేజర్ న్యూస్( ఆగస్టు 15):**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేడ్చల్ ఉమ్మడి మండల వ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగింది. గుండ్లపోచంపల్లి, మేడ్చల్, ఎల్లంపేట మున్సిపల్ పరిధుల్లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వివిధ పాఠశాలలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన ప్రదర్శనలు, పాటలు, నృత్యాలు వేడుకలకు ఆకర్షణగా నిలిచాయి.అధికారులు, కమిషనర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, స్వచ్ఛంద కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకోవాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశం ప్రసంగాల్లో ప్రధానాంశమైంది.అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు తాము విధులు నిర్వహిస్తున్న అన్ని కార్యాలయాల్లో మరియు వివిధ ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేసి, ప్రగతిశీల అభివృద్ధికి ప్రజల సహకారం కోరారు.ప్రజలు



## అంకిత సంస్థ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

- జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ జెడ్పీటీసీ చంద్రయ్య


అంకిత సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పరిగి మాజీ జడ్పీటీసీ చంద్రయ్య.

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 15).**
అంకిత స్వచ్ఛంద సంస్థ వికారాబాద్ జిల్లా కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి. చంద్రయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, అనంత్ కుమార్, నర్సింలు, వెంకటయ్య, సంజీవ్ రావు, సాయి తేజ, కృష్ణ, రవి తేజ, విజయలక్ష్మి, అర్చన తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ జడ్పీటీసీ చంద్రయ్య.

## ఎస్పీ ఆఫీస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి


ఎస్పి కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15)ః
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలి అని ఆయన అన్నారు.ఎస్పీ గారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

అంతేకాకుండా, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి.మురళీధర్, డిసిఆర్‌బి డిఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ వీరేష్, తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు15): కొందుర్గు మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి వద్ద పంచాయితి కార్యదర్శి సురేఖ, బాలికల ప్రాథమికోన్నత పాఠశాల వద్ద, బాలుర ప్రాథమిక పాఠశాల వద్ద, అంగన్‌వాడి కేంద్రం వద్ద, పిఏసిఎస్ వద్ద చైర్మెన్ చిట్టెం దామోదర్‌రెడ్డి, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, మహిళా సమాఖ్య వద్ద అధ్యక్షురాలు ఎం భారతమ్మ, ఎంపిడివో కార్యాలయం వద్ద ఇంఛార్జి ఎంపిడివో ఎం గణపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారిణి డాక్టర్ అమృతాజోసఫ్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ రఘురాం, పోలీస్ స్టేషన్ వద్ద షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య, తహాశీల్దార్ కార్యాలయం వద్ద తహాశీల్దార్ రమేష్ కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్‌లో గ్రామ పంచాయితి వద్ద పంచాయితి కార్యదర్శి జర్పుల రమేష్, అమృత సరోవర్‌లో భాగంగా తుంగకుంట వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. చెక్కలోనిగూడ ప్రాథమిక పాఠశాలలో, గంగన్నగూడ గ్రామ పంచాయితి వద్ద, అంగన్‌వాడి సెంటర్‌లో, ముట్పూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అమృత సరోవర్ పథకంలో భాగంగా మండల కేంద్రం శివారులో ఉన్న రంగరోనికుంట, చెర్కుపల్లిలో దేవునికుంట, గంగన్నగూడలో ఉప్పలమ్మకుంట, పర్వతాపూర్‌లో మంజులకుంటల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిధిలోని పులుసుమామిడిలోని కేజీబీవి పాఠశాలలో ప్రత్యేకాధికారిణి షకీనా నిస్సీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కేజీబీవిలో గత సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యు రెండో సంవత్సరంలో జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించిన జి దివ్యకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు







నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా మోమెంటో, నగదు బహుమతిని పొందింది.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మహేశ్వరం, మేజర్ న్యూస్ ( ఆగస్టు 15): 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల కార్యాలయాలలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.

★ -మండల రెవెన్యూ కార్యాలయంలో తాహాసిల్దార్ సైదులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్,ఆర్ఐలు, నెవెన్యూ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

★ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలజా రెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో, సూపరిండెంట్, ఎంపీవో, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

★మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

★-పోలీస్టేషన్లో సీ.ఐ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు హెడ్కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

★-పిఏసిఎస్ సొసైటీలో చైర్మన్ పాండు యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్లు,నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల ఎంఈవో కార్యాలయంలో మండల విద్యాధికారి కస్నా నాయక్ జెండా ఆవిష్కరించారు.





★ఐకేపీ కార్యాలయంలో ఏపీయం సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలలో ప్రధానోపాధ్యాయులు. ప్రిన్సిపాల్ జాతీయ పతాకం ఎగురవేశారు.

★ వివిధ పార్టీ కార్యాలయలో పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ఆయా పార్టీల నాయకలు పాల్గొన్నారు.

★తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వాణి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మండలంలో ఘనంగా స్వాతంత్రదినోత్సవ సంబురాలు





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): నందిగామ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వశాఖల అధికారులు, రాజకీయపార్టీలు, యువజన సంఘాల నాయకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనసమర్పణగావించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయం ఎదుట తహసీల్ధార్ రాజేశ్వర్,మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ సుమతి, పోలీస్‌స్టేషన్ ఎదుట సి.ఐ ప్రసాద్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణగావించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలకు వందన సమర్పణ గావించారు. ఆయాచోట్ల నిర్వహించిన కార్యక్రమంలో నాయబ్ తహసీల్ధార్ లక్ష్మయ్య, గిర్ధవరు శ్రీనివాస్, ఎస్.ఐ దేవరాజ్, నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్‌లు నర్సింహ్మా, మల్లేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మా, వివిధ పార్టీల నాయకులు శ్రీకాంత్, పిట్టల కృష్ణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ తరలింపు పై కేసు నమోదు





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు15): పశువులను అక్రమంగా తరలిస్తున్న సంఘటన శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో వెలుగు చూసింది. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పూరాకు మొత్తం 90 పశువులను అక్రమంగా రెండు కంటైనర్‌లలో తరలిస్తుండగా, మార్గ మధ్యలో కొందుర్గు మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో పోలీసులు వాహనాలను ఉదయం 11 గంటలకు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రెండు కంటైనర్లను పోలీసులు పరిశీలించాగా, ఒక కంటైనర్‌లో 50 పశువులు, మరో కంటైనర్‌లో 40 పశువులు కనిపించాయి. మొత్తం 90 పశువులను హైదరాబాద్‌లోని జియాగూడలోని శ్రీసమారియా కామధేను గోశాలకు తరలించారు. ఈ విషయమై రెండు కంటైనర్ల ఇద్దరు డ్రైవర్లు అతీఫ్ ఖాన్, శంకర్, క్లీనర్లుసునిల్, ఇతాషామోద్దిన్‌లపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.

## మత్తులో నేటి యువత బతుకు చిత్తవుతుంది :సీఐ కె.సీతారం



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 15): నేడు యువత మత్తుకు బానిసలై వారి బతుకులను నాశనం చేసుకుంటున్నారని సీఐ సీతారాం అన్నారు. శుక్ర వారం మం డలంలోని సరస్వతి గూడలో కందుకూరు పోలీస్టేషన్ ఎస్.ఐలు పరమేష్, మహేందర్ సమక్షంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు, గ్రామ పెద్దలతో యువతకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... యువకులు డ్రగ్స్, మద్యంకు అలవాటు పట్టి విచక్షణ కోల్పోయి సైకోలుగా మారుతున్నారని అన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. యువకులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాదయ్య, రాము, గ్రామస్తులు కాల్వ శ్రీనివాస్, మహేందర్, వినోద వంశీ, మల్లేష్, యూత్ అధ్యక్షులు మహేందర్, గోపిరెడ్డి జంగారెడ్డి, బూసరమోని అంజయ్య, కుమార్, యాదయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంప పత్రం అందుకున్న ఆర్డీవో





కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ సేవలకు గాను కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిల చేతుల మీదుగా ప్రశంస అందుకున్నారు.

★కందుకూరు పోలీస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పాండురంగారెడ్డి విధుల్లో విశిష్ట ప్రతిభన పరిచినందకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా సీఐ సీతారం విధుల్లో ఇదే విధమైన ప్రతిభ ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. సీఐ సీతారాంను కానిస్టేబుల్ పాండురంగారెడ్డిని అభినందించారు.

# ఊరువాడ రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 15 ): ఆమనగల్లు మండలం తో పాటు పట్టణంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని రాజీవ్ గాంధీ కూడలి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా పండుగకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ యాట గీత నరసింహ, పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో అధికారులు,మునిసిపల్ కార్యాలయం లో కమిషనర్ శంకర్, పోలీస్ స్టేషన్లలో సిఐ జానకిరామ్ రెడ్డి, తాహసిల్దార్ కార్యాలయంలో సిహెచ్ లలిత, అదేవిధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన జెండా పండుగకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై కాటన్ మిల్లు ఆవరణలోఆచారి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంఆవరణలో ఇంచార్జ్ ఎంపీడీవో, ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సిడిపిఓ శాంతి రేఖ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, వివిధ గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ ప్రత్యేక అధికారులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు , వివిధ యువజన సంఘాల నాయకులు, ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలలో,జాతీయ పథకాన్ని ఎగరవేశారు. ఉదయం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున




జాతీయ జెండాలు చేతభూనీ చిన్నారులు వివిధ వేషాధారణలతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పట్టణ పుర ప్రముఖులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- స్వాతంత్ర్య దినోత్సవం ముందు రోజు విద్యార్థులకు సెలవు ప్రకటన
- జాతీయ పండుగకు విద్యార్థులను దూరం చేస్తున్న పాఠశాల
- పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆందోళన

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 15): కందుకూరులోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని 1,2 వ తరగతుల విద్యార్థులకు సెలవు ప్రకటించి విద్యార్థులను జాతీయ పండుగలకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ పండుగను అందరం జరుపుకోవాలని కాని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఏదో సాకు చెపుతూ పాఠశాలకు సెలవు ఉందని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎందరో త్యాగమూర్తులు స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించారని, అటువంటి గొప్ప సందేశాన్ని విద్యార్థులకు తెలియజేయాలని కాని విద్యార్థులకు దూరం చేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు ఎందుకు సెలవు ప్రకటించారని అడగడంతో ఏబీవీపీ నాయకులు, పాఠశాల యాజమాన్యానికి వాగ్వివాదం చెలరేగడంతో ఏమి



చేసుకుంటో చేసుకోపోదని అంతా మాఇష్టం అని సమాధానం ఇస్తున్నారని ఏబీవీపీ నాయకులు తెలిపారు. ప్రభుత్వం నిబంధనలను తుంగతో తొక్కుతున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కడ్తాల్ సూర్య రిపోర్టర్ లక్ష్మణ్‌నాయక్‌కు పితృవియోగం

★పార్థీవదేహనిన సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 15): కడ్తాల్ మండలం వాస్‌దేవ్‌పూర్ గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ పాత్లావత్ లక్ష్మణ్‌నాయక్, వాస్‌దేవ్‌పూర్ మాజీ సర్పంచ్ పాత్లావత్ నరేందర్‌నాయక్‌ల తండ్రి పాత్లావత్ సక్రియానాయక్ (85) గురువారం రాత్రి మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు శుక్రవారం వాస్‌దేవ్‌పూర్ గ్రామానికి చేరుకొని సక్రియానాయక్ పార్థీవదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ ఎంపిటిసి లచ్చిరాంనాయక్‌లు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపికైన ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 15) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు, హెచ్ ఇ వో తిరుపతిరెడ్డిలు జిల్లా స్థాయిలో ఎంపికయ్యారు, విధి నిర్వహణలో వారికి కేటాయించిన విధులలో ఉత్తమ సేవలు అందించిన వారికి ఉత్తమ సేవ పురస్కారాలు, మెమొంటోలు అందజేసినట్లు జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ కార్యాల ఆవరణలో నిర్వహించిన ప్రధానోత్సవల కార్యక్రమాల లో ఉత్తమ డాక్టర్ నాగరాజు, ఎంపిఓ తిరుపతిరెడ్డిలకు, డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిలతో కలిసి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా మేమొంటో, ప్రశంసా పత్రాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలుఅందుకున్న డాక్టర్ నాగరాజు, తిరుపతిరెడ్డి లను, పలువురు అభినందించినట్లు ఆయన వివరించారు.

# ఉత్తమ అవార్డుకు ఎంపికైన అరవింద్




ఆమనగల్లుమేజర్ న్యూస్ (ఆగస్టు 15) పట్టణానికి చెందిన పాపిశెట్టి అరవింద్ కు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు లభించింది. డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కృష్ణ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా అరవిందును అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు, మెడికల్ షాప్ నిర్వాహకులు పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ నిర్వాహకులు రాములు, యాదయ్య తదితరులున్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 15) : ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ప్రథమ శ్రేణిన్యాయమూర్తి కాటం స్వరూప హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను న్యాయమూర్తి స్వరూప అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ, లైబ్రేరియన్ వి మల్లేష్, క్రీడా కార్యదర్శి శేఖర్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్, న్యాయవాదులు గణేష్ గౌడ్, సంతోష్, సర్దార్ నాయక్, బిక్యా నాయక్, శ్రీనివాస్, రమేష్, మహేష్, శ్రీశైలం, నరేందర్, సూపరిండెంటెడ్ మురళీధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీకి మోనార్క్

- సమయపాలన పాటించకుండా పంద్రాగస్టు వేడుకలను అవమానించాడని ఆగ్రహించిన గ్రామస్తులు
- మున్సిపల్ కార్యాలయాల్లో జండా వందనం చేయకుండా మైనార్టీ పాఠశాలలో కార్యక్రమాలకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్
- ఈ కమిషనర్ మాకొద్దంటున్న మున్సిపల్ గ్రామాల ప్రజలు : కమిషనర్‌తో వాగ్వాదానికి దిగిన వైనం



మొయినాబాద్ మేజర్ న్యూస్ దేశమంతా వేకువ జాము నుండి దేశ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి తలామునకలైతుంటే మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ అందుకు భిన్నంగా ప్రవర్తించి భద్రాగస్టు వేడుకలను అవమానించారని చిలుకూరు గ్రామంలోని పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ఆగ్రహం కమిషనర్ పై నిప్పులు చెరిగారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహ గౌడ్ మాట్లాడుతూ ఉదయాన్నే గ్రామ మున్సిపల్ కార్యాలయంలో జెండాలు ఎగరవేయకుండా మున్సిపల్ కమిషనర్ మైనార్టీ పాఠశాలల్లో ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరుకావడమేంటని మున్సిపల్ కమిషనర్ను నిలదీశారు 12:30 గంటలకు పంచాయతీ కార్యాలయానికి వచ్చి అప్పుడు నేను జాతీయ జెండా అనే విగ్రహిస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు ఇది ముమ్మాటికీ జాతీయ జెండాను అవమానించడమేనని మున్సిపల్ కమిషనర్ పై నాయకులు మండిపడ్డారు ఇలాంటి కమిషనర్ మొయినాబాద్ మండలంలో అవసరం లేదని వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతన్ని సస్పెండ్ చేయాలని ప్రతి విషయంలోనూ ఇదేవిధంగా ప్రవర్తిస్తున్నాడని ఎప్పుడూ గ్రామ సమస్యలు మాట్లాడదామని ఫోన్ చేసిన మాట్లాడకుండా నేను ఫోన్ ఎత్తను నా ఇష్టం మీకెందుకు చెప్పాలి నేను ఒక గజిటెడ్ ఆఫీసర్ను నాతో మాట్లాడే భారత మీకు లేదంటూ మున్సిపల్ గ్రామాల ప్రజలను అవమానిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇతడు విచ్చలవిడి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అతని దృష్టికి వచ్చిన వారి దగ్గర ఆలోచి పడుతున్నారని చిలుకూరు గ్రామస్తులు ఆరోపించారు ఈ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు

## తహసీల్దార్ కార్యాలయం లో ఎం పి డి ఓ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:(ఆగస్టు 15): మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర్ మువ్వెన్నల జండాను ఎగురవేశారు, ఎం పి డి ఓ కార్యాలయంలో ప్రవీణ్ కుమార్ జండా ను ఎగుర వేశారు. గుఱ్ఱం పల్లి లో నీ పాఠశాల లో ప్రధానోపాధ్యాడు విట్టలయ్య మూడు రంగుల జెండ ను ఎగురవేశారు, జిల్లేడు లో నీ పాఠశాల లో ప్రధానోపాధ్యాలు జండా ను ఎగుర వేశారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ జండా ను ఎగుర వేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ విజయ్ జండా ను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాలలో గుఱ్ఱం పల్లి గ్రామ ఉపాధ్యాయు లు సి. ఎచ్. సంగీత, యు. సుగుణ, జువెరియ, నిర్మల, ప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్ సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్ మాజీ మాజీ సర్పంచ్ మాజీ జ్పెటీసీ మచ్చ సుధాకర్ రావుసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, ధీమా గణేశ్, కోనేరు నర్సింగ్ రావు, గుఱ్ఱం



పల్లి శ్రీనివాస్ చారి, ఇస్మాయిల్, అజ్మరీ, జబ్బార్, బెక్కం శశిధర్, ఏళ్లేశ్వర్, బాలయ్య, శత్యాయ్య, కావాలి వెంకటేశ్, నారాయణ గౌడ్, కాజమియ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 15): ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శ్రీపురం రవిందర్‌రెడ్డి అధ్యక్షతన వివిధ అభివృద్ధి పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ ఆనేగౌని దేవిపాండు గౌడ్ తనతల్లి ఆనేగౌని పార్వతమ్మ జ్ఞాపకార్థం షెట్ నిర్మాణంకు సహకరించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్నారైల సహకారంలో ఆర్‌వోఆర్ ప్లాంట్ ఏర్పాటుచేశారు. పాపగల్ల రవీందర్ స్టేజి నిర్మాణం కొరకు సహకారం అందించారు. వాటర్ ప్లాంట్‌కు సంవత్సరానికి 10 వేలచొప్పున 10 సంవత్సరాలకు గాను లక్ష రూపాయలు ఇస్తానని కొత్తపల్లి గీతారెడ్డి సురేందర్‌రెడ్డి ముందుకు వచ్చారు. కొత్తపల్లి యమునారెడ్డి 4 బీరువాలకు 20 వేలు,గ్రంథాలయ పుస్తకాలకు కొరకు ముందకు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. బొక్కజంగారెడి నిర్వహణకు తనవంతు సహాకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి పులిమామిడి పాఠశాలకు అవసరమైనా సహాకారం అందించే విధంగా కృషిచేస్తానని జంగారెడ్డి తెలిపారు. ఏకశీల యువజన సంఘం అధ్యక్షులు పాండురంగారెడ్డి పాఠశాలకు సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి పెద్దలు, యువకులు, విద్యావంతులు తమవంతు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

## శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 15) : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాన్నెగూడ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ గ్లోబల్ క్లబ్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో 1500 ప్రత్యేక గాంధీ విగ్రహాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ విగ్రహాల ప్రదర్శనను స్కూళ్లలో నిర్వహించడం ద్వారా మహాత్మా గాంధీ యొక్క గొప్పతనం, వారి విలువలను ఈ తరం పిల్లలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. 1500 విగ్రహాలను ప్రదర్శించిన సందర్భంగా వండర్



బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ స్కూల్ నిర్వాహకులకు ప్రత్యేక మెమెంటోను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శ్లోక ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్తా, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుక్కా పీలుస్తున్న వ్యక్తులు అరెస్టు

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 15) : ఫామ్ హౌస్ లో ఉండి హుక్కా పీలుస్తున్న 7గురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని గండి గూడా గ్రామంలో 14 రాత్రి 12 గంటల 15నిమిషాలకు సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులు ఎం ఆర్ జి ఫామ్ హౌస్ లో హుక్కా తాగుతున్నారని సమాచారం రావడం తో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సిటీ కి చెందిన 7గురు వ్యక్తులను 1). ఎండీ. దస్తగిరి, 2). ఎస్ కే. అసద్, 3). అర్బజ్ షరీఫ్, 4). సయ్యద్ అర్బజ్, 5). ఎండీ అమిర్, 6). ఎండీ రెహానా, 7). ఎండీ ఫారజ్ ను అరెస్ట్ చేశారు. సంబంధిత అధికారుల నుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా ఫామ్ అవుతున్నందు పార్టీ చేసుకుంటూ ఉండగా శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం వారి వద్ద నుంచి హుక్కా తాగడానికి ఉపయోగించే పరికరాలను స్కూటీ 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు...





మొయినాబాద్ మేజర్ న్యూస్ ఆగస్టు 15.. మొయినాబాద్ మండల్ లో పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోనూ మహిళా సమాఖ్య వికలాంగుల భవన్ దల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి మండలంలోని అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జాతీయ జెండాను ఎగరవేశారు రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ గౌతమ్ కుమార్ ఎగరవేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మనమందరము స్వేచ్ఛగా స్వతంత్రంగా జాతీయ జెండాను ఎగరవేస్తున్నామంటే అందుకు కారణం ఎందరో మహనీయుల త్యాగఫలం అన్నారు ఈ 79 వ పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్క పౌరుడు దేశ చరిత్రను తెలుసుకొని దేశాభివృద్ధిలో పాలి భాగస్తులు కావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మీడియా మిత్రులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 15):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ లో 79వ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ తాటి మహేష్, ప్రిన్సిపల్ తాటి సుజాత జెండా ఆవిష్కరించి, విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్కూల్ విద్యార్థులు వివిధ వేషధారణలతో నృత్య కళాపాలు నిర్వహించారు. మంచి ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సుమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విదేశీయుల బర్త్ డే పార్టీని భగ్నం చేసిన ఎస్ఓటి పోలీసులు

**▶▶ ఎస్.కె నేచురల్ రిటీట్ ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టిన 100 మంది పోలీసులు ▶▶ పార్టీలో గంజాయి విదేశీ మద్యం స్వాధీనం చేసుకున్న నార్కోటిక్స్ ఎక్సైజ్ పోలీసులు ▶▶ 11 దేశాలకు చెందిన యువతీ యువకులు కావడం విశేషం ▶▶ 51 మంది విదేశీయులపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు ▶▶ పోలీసుల నిబంధనలకు విరుద్ధంగా డీజే మద్యం ఏర్పాట్లు చేసిన ఫామ్ హౌస్ నిర్వాహకులపై కేసు నమోదు**



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఆగస్ట్ 15) మొయినాబాద్ మండల్ హైదరాబాద్ కూతవేటు దూరములో ఉండడంతో ఫామ్ హౌస్ లో కల్చర్ విచ్చలవిడిగా పెరిగిపోయింది దాంతో హైదరాబాద్ కు చెందిన వారు ఏ పార్టీ చేసుకోవాలన్నా ఏ ఈవెంట్స్ చేసుకోవాలన్న మొయినాబాద్ మండల్ అడ్డాగా మారింది అందులో భాగంగానే శుక్ర శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రాజేంద్రనగర్ మున్సిపల్ పరిధిలోని సన్ సిటీ ప్రాంతంలో నివాసం ఉంటున్న 11 దేశాలకు చెందిన కొందరు వ్యక్తులు బర్తడే పార్టీని సెలబ్రేట్ చేసుకునేందుకు మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం జాగీర్ రెవెన్యూ లో గల ఎస్ కె నేచురల్ రిట్రీట్ ఫామ్ హౌస్ బుక్ చేసుకున్నారు బర్త్డే పార్టీకి 51 మంది విదేశీ యువతి యువకులు పాల్గొన్నారు బర్త్డే పార్టీలో డ్రగ్స్ గంజాయి విదేశీ మద్యం సేవించి విచ్చలవిడిగా నృత్యాలు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న శంషాబాద్ ఎస్వోటీ పోలీసులు మొయినాబాద్ పోలీసులు సంయుక్తంగా గురువారం రాత్రి 100 మంది పోలీసులతో ఎస్కే నేచురల్ ఫామ్ హౌస్ లో చుట్టుముట్టి బర్త్ డే పార్టీలో పాల్గొన్న 51 మందిని అదుపులోకి తీసుకున్నారు శుక్రవారం ఉదయం నార్కోటిక్స్ ఎక్సైజ్ పోలీసులు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు ఈ సందర్భంగా డిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ 11 దేశాలకు చెందిన యువతీ యువకులు రాజేంద్రనగర్ మున్సిపాలిటీ పరిధిలోని సన్ సిటీ ప్రాంతంలో నివాసముంటు వారిలో ఒకరి పుట్టిన రోజు సందర్భంగా బాకారం జాకెట్ లోని ఎస్కే నేచురల్ రిట్రీట్ ఫామ్ హౌస్ ను బుక్ చేసుకున్నారు అయితే పోలీసు వారి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మ్ హౌస్ నిర్వాహకులు అందులో సౌండ్ సిస్టం మద్యం సేవించేందుకు ఏర్పాట్లు చేశారు పార్టీలో పాల్గొన్న 51 మంది యువతి యువకులకు నార్కోటిక్స్ పరీక్షలు నిర్వహించగా వారిలో 2. మహిళలు 1.యువకుడు గంజాయి సేవించినట్టు తేలిందన్నారు అయితే వీరు అందరూ వివిధ దేశాలకు చెందిన వారు కావడంతో ఇమిగ్రేషన్ అధికారులు అక్కడికి చేరుకొని వారి వీసా పర్మిషన్



పరిశీలించగా వారిలో 6. మహిళలు 9. మంది యువకులకు సరియైన పత్రాలు ఉండడంతో వారిని అక్కడి నుంచి వదిలేయడం జరిగిందన్నారు అయితే మిగతా వారి వీసా పత్రాలు సరిగ్గా లేకపోవడంతో వారిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు బర్త్డే పార్టీలో పోలీసుల నిబంధనలకు విరుద్ధంగా 90 మద్యం బాటిళ్లు బీర్ బాటిల్ వోడ్కా మెన్షన్ హౌస్ బాటిల్స్ రాయల్ చాలెంజ్ ఐకానిక్ వైట్ బుక్ ఆర్ట్ బీర్స్ రకరకాల మద్యం ఏర్పాట్లు చేశారని వాటిని పూర్తిగా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఎక్సైజ్ ఇమిగ్రేషన్ అధికారులు స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ఉంటా



మొయినాబాద్ మేజర్ న్యూస్ 15 ఆగస్ట్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటానని చిన్న మంగళారం గ్రామానికి చెందిన గడ్డమీది విష్ణు గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న మంగళారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆయన సొంత డబ్బులతో ఉచితంగా షూస్, టై బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తన వంతు సహకారాలు ఉంటాయని చెప్పారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. గ్రామానికి సేవ చేయడమే తమ కుటుంబ లక్ష్యమని చెప్పారు. ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విష్ణు గౌడ్ భరోసాని ఇచ్చారు. భవిష్యత్తులో విద్యార్థులు విద్యా సామాజిక రంగాల్లో రాణించేందుకు పలు సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు మరెందరు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి కృతనిశ్చయంతో పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మంగళారం గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమీది సుకన్య హరిశంకర్ గౌడ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత రత్న అవార్డు గ్రహీత తలారి శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# శంకర్‌పల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు











శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 15) శంకర్పల్లి మున్సిపాలిటీ మరియు మండల లోని గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ 9,10 వ బ్లాక్ వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎండిఓ వెంకయ్య గౌడ్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సురేందర్, వ్యవసాయ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## శంషాబాద్ వ్యాప్తంగా ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు









శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 15) : స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ పట్టణంలో ఉదయం నుండి ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయాలో కళాశాలలో గ్రంథాలయం, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయాలో యువజన సంఘాలో వివిధ వ్యాపార సంస్థలలో మూడు రంగుల జెండా ఎగురవేసి ఊరూవాడ ఘనంగా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం







బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 15): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ పలు కాలనీలలో శ్రీ సత్య సాయి నగర్ కాలనీలో జెండా పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అన్నారు. అలాగే ఎంతో కష్టపడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఇచ్చిన ప్రతిఫలాలు కింది స్థాయికి చేరినప్పుడే రాష్ట్రానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు ద్యాసనీ తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సత్తన్న మల్లారెడ్డి, తులసి వెంకటేశ్వర్లు, దయానంద్, జనార్దన్ రెడ్డి, పాండియా, హర్షవర్ధన్ రెడ్డి, చరణ్ కాంత్, రవి, కృష్ణారెడ్డి, నవీన్, అంజన్, భాస్కర్, భావన, ఋషి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.. పారిజాత రెడ్డి

### ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 15): యావత్ భారత దేశ ప్రజలందరికీ ముఖ్యంగా తెలంగాణ ప్రజానీకానికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్, నాదర్ గుల్, మల్లాపూర్ లోని పలు కాలనీలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా పలు కాలనీలలో పర్యటించి, వివిధ సమస్యలపై చర్చించుతూ మాజీ మేయర్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. ఎందరో దేశం కోసం ప్రాణాలను సైతం విడిచిపెట్టారని అటువంటి వారిని మనం ఈ సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. దేశం పట్ల గౌరవం కలిగి ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, కాలని కమిటి సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:(ఆగస్టు:15): 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గుల్టం పల్లి గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు పోచం బావి మహేందర్ %అ% ఈ రోజు గుల్టం పల్లి పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మన దేశం ను ఆంగ్లేయులుఅక్రమంగా ఆక్రమించుకొనిఆంగ్లేయులు మన భారతీయులను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆయన తెలిపారు. అలా కాకుండా ప్రజా ధనాన్ని కొల్లగొట్టి మహిళలను కూడా ఎంతో ఇబ్బంది పెట్టారని ఆయన తెలిపారు. మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనుబహుల త్యాగ ఫలితమే మనకు 1947 ఆగస్టు 15 న మన దేశం మనకు వచ్చిందని ఆయన తెలిపారు.%ఖ%. ఆ త్యాగమూర్తి ల వల్లనే మనం ఈ రోజు స్వేచ్ఛగా గాలి పీల్చుకుంటూ న్న మని మహేందర్ పండితులు విద్యార్థుందరికీ తెలిసేలా ప్రసంగించారు. విద్యార్థులు కరతాళ ధ్వనులతో మర్మోగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్. సంగీత, నిర్మల ప్రసాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, ఈరని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.